విష పురుగు!

పోలవరపు ఆనందరావు

స్కూటర్ గేటు బయట ఆపి హారన్ నొక్కాను.

పనిపిల్ల అంబుజం పరుగెత్తుకొని వచ్చి గేటు తీసింది...

స్కూటరుని లోపలకు పోనిచ్చి పోర్టికోలో ఫియెట్ ప్రక్కనే ఆపాను. ఆసరికి గేటు వేసిన అంబుజం నా దగ్గరకు వచ్చి, "అమ్మగారు మీకోసం ఎదురుచూస్తున్నారు బాబూ!" చెప్పింది.

రెండు క్షణాలు అంబుజం కళ్ళలోకి చూశాను. చిన్నగా నవ్వాను. అంబుజం సిగ్గుతో మెలితిరిగి పోయింది.

అంబుజానికి దాదాపు ఇరవై ఏళ్ళుంటాయి. వాళ్ళ అమ్మా-నాన్నా తిరుచ్చిలో ఉంటారు. చిన్న వయసు లోనే ఆంధ్రదేశానికి పనిపిల్లగా వచ్చేసింది. ఆరేళ్ళుగా మా ఫ్యామిలీలాయర్ గారింట్లో పని చేసింది. మా వంట ముసలమ్మ చనిపోవడంతో, అమ్మపడే ఇబ్బంది చూడలేక

లాయర్ గారు, అంబుజాన్ని ఆరు నెలల క్రితం మా ఇంటికి పంపించారు.

అంబుజం కనుముక్కు తీరైన పిల్ల! చామనఛాయగా ఉంటుంది. పనిపిల్లగా ఉంటూ పని చేస్తుండటంవల్లనేమో అవయవాలన్నీ పొందికగా, పుష్టిగా ఉంటాయి. నేను చదివే సెక్స్ పుస్తకాల పరిజ్ఞానంవలన కాబోలు అంబుజం కళ్ళల్లో ఏదో వాంఛ నాకు కనబడుతూ ఉంటుంది. 'కామెర్లరోగి' సామెతలాగ ఆ వాంఛ అంబుజం కళ్ళల్లోనే ఉందో-లేక నా కళ్ళల్లోనే ఉందో తెలీదుగాని, మొత్తానికి అంబుజాన్ని చూడగానే నాలో తీవ్రమైన వాంఛలు యుద్ధం చేస్తుంటాయి.

స్కూటరు శబ్దం విన్నది కాబోలు, అమ్మ వరండా లోకి వచ్చి, "ప్రసాద్" అని పిలవడంతో ఆలోచనలు ఆపి, అమ్మవేపు చూసి నవ్వి — వరండాలోకి వచ్చాను.

"ప్రసాద్! సరోజ మెయిల్‌కు వస్తోంది. వెళ్ళి తీసుకు రా!" చెప్పింది అమ్మ.

సరోజ మామయ్య కూతురు! మా ఇంటిలో నేను ఎలా ఒక్కడినో మామయ్యకు కూడా సరోజ ఒక్కతే కూతురు. సరోజకూ - నాకూ పెళ్ళి చేయాలని అందరి ఏకాభిప్రాయం! సరోజను నేనూ ప్రేమించాను.

సరోజ పోయిన సంవత్సరమే డిగ్రీ ముగించింది. నేను ఇంకా ఫైనల్ ఇయర్‌లోనే ఉన్నాను. సరోజ చూపే ప్రేమ, చనువు నాకు యీ భేదాన్ని గుర్తు చేయడం లేదు.

ఈ ప్రేమకథ ఇలాగే సాగిపోతే యెలాగుండేదేమో గాని, నాకు నిర్మలతో పరిచయం కలిగి, అభివృద్ధి చెంద

టంతో నా మనసులో అప్పటివరకూ ఉన్న సరోజ స్థానం క్రమేపి చిన్నదై పోయింది. సరోజకంటే నిర్మల అంద కత్తె. నా థియరీ ప్రకారం యెంత అందమైన అమ్మాయి అయితే, మనసుకూడా అంత అందంగా వుంటుంది. పైగా నిర్మల నన్ను చాలా గాఢంగా ప్రేమిస్తోంది కూడా!
టైమ్ చూశాను. మెయిల్ రావడానికి యింకా అర గంట టైం ఉంది. ఉషారుగా లోపలకు నడిచాను.

షవర్ నుండి గోరువెచ్చటి నీరు శరీరంమీద పడు తోంది. చాలా హాయిగా అనిపించింది. మనసంతా సరోజవేపు లాగుతోంది. బహుశా సరోజకూ నాకూ మధ్య నున్న శరీర సంబంధమే దీనికి కారణం కాబోలు...!

సరోజ నన్ను ప్రేమించింది. తన శీలాన్ని ఏ సంకో చమూ లేకుండా అడిగిన వెంటనే నాకు అర్పించింది. అప్పట్లో సరోజను మోసం చేద్దామనే ఐడియా నాకు లేదు; కాని నిర్మలలాంటి అందగత్తె నిన్నే ప్రేమిస్తు న్నాను అని వెంటపడితే ఏ మగాడు మాత్రం కాదన గలడు?
సరోజ రాగానే అసలు విషయం చెప్పేయాలి! శారీ రక సంబంధం ఉన్నంత మాత్రాన పెళ్ళి చేసుకోవాలని ఎక్కడుంది? తనకూ కోరిక ఉండబట్టే అరోజు అలా లొంగిపోయింది. అందులో నా తప్పు ఎంతమాత్రమూ లేదు. ఆడది అయినందుకు తను జాగ్రత్తగాఉండాల్సింది. నాకు ఇంత తేలికగా లొంగిపోయిన ఆడది ఇంకొకరికి మాత్రం యెందుకు లొంగిపోయి ఉండదు? ఇలాంటి వాళ్ళను అసలు నమ్మకూడదు.
నిర్మల చాలా స్ట్రిక్టుగా ఉంటుంది. చేయిని కొంచెం

చనువుగా గట్టిగా నొక్కితేనే రెండురోజులు మాట్లాడదు. తన శీలాన్ని యెంతో జాగ్రత్తగా రక్షించుకుంటోంది. పెళ్ళి తరువాతే నాకు చనువుగా ప్రవర్తించే హక్కు ఉంటుందట! నిర్మల థియరీ కూడా నాకు బాగా నచ్చింది. నిర్మలలాంటి మానాభిమానాలుగల అమ్మాయి నాకు భార్యగా రావడం కంటే అదృష్టం యేముంటుంది?

స్నానం ముగించి, డ్రెస్ చేసుకుని, ఫియెట్‌లో స్టేషన్‌కు బయలుదేరాను.

కారు పార్క్ చేసి, స్టేషన్‌లోకి ప్రవేశించేసరికి ప్లాట్‌ఫారం టికెట్ బుకింగ్ వేపు నడవబోయాను. అంతలో ఎగ్జిట్ ద్వారంనుండి సరోజ సూటుకేసుతో బయటకు రావడం కనిపించింది.

సరోజను చూడగానే శరీరం మత్తుగా జలదరించింది. ఇదివరకటి కంటే కొంచెం లావయింది. తెల్లటి చీరలో నిండుగా కనిపిస్తోంది.

మా ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. మెల్లిగా సరోజవేపు నడిచాను. నన్ను చూడగానే సరోజ మొహంలో ఏదో వెలుతురు చోటుచేసుకుంది. ఆ కళ్ళల్లో కనపడే మెరుపుకు నేనే కారణం అనుకోగానే కాస్త గర్వంగా ఉంది.

"బాగున్నావా బావా?" ప్రేమగా అడిగింది.

చిన్నగా నవ్వి, తలూపి సూటుకేసు నా చేతుల్లోకి తీసుకున్నాను. ఇద్దరం కారువేపు నడిచాము.

"ఏమిటి బావా, బొత్తిగా లెటర్స్ వ్రాయడమే మర్చిపోయావు? కొంపదీసి దుష్యంతుడివి అయిపోలేదు కదా!" అడిగింది దారిలో.

"అబ్బే! అదేమీ లేదు. పరీక్షలు దగ్గరకొస్తున్నాయి కదా" చెప్పాను. కాని, ఈ కారణం ఒక్కటే సరోజకు నమ్మకం కలిగించడం కష్టమని తెలుసు! మెల్లిగా రెండు మూడు రోజులలో అసలు విషయం చెప్పాలి!

సరోజను చూడగానే అమ్మ మొహం వెలిగిపోయింది.

ఇదివరకు అలాంటి వెలుగును చూసి తృప్తిగా ఫీలయ్యేవాడిని. కాని, ఈసారి మాత్రం నాకు అంతగా నచ్చలేదు. అమ్మ సరోజమీద అంతగా ప్రేమానురాగాలు పెంచుకోవడం మంచిది కాదనిపిస్తోంది. మామయ్య కూతురు అనే బంధం తప్పితే సరోజలో ఏ ప్రత్యేకతా లేదు. దేశంలో సరోజలాంటి ఆడపిల్లలు చాలా తక్కువ అని అమ్మ అభిప్రాయం!

అమ్మ సరోజను లోపలకు తీసుకెళ్ళింది.

2

"నిర్మల ఇంట్లో ఉందా?" అడిగాను.

రాఘవులు నవ్వాడు. ఎప్పుడు జర్ధాకిళ్ళీ నములుతూం తూండటంవల్ల కాబోలు పళ్ళన్నీ గారపట్టి ఉంటాయి. ఆ నవ్వు చూస్తేనే నాకు కంపరంగా ఉంటుంది. అయినా భరించాలి! తప్పదు. ఆ నవ్వు వెనుక నిర్మల నవ్వు దర్శనమవుతుంది. గులాబీపువ్వుచుట్టూ ముళ్ళు ఉండటం అంటే ఇదేనేమో!

రాఘవులు నిర్మలకు మేనమామట! వయసు నలభై ఏళ్ళుపైన ఉంటాయి. నిర్మల పుట్టిన రెండేళ్ళకు తండ్రిని పోగొట్టుకుంటే, నిర్మలను, నిర్మలతల్లి సుభద్రమ్మను ఈయనే పెంచి పెద్దచేశాడని నిర్మల చెబుతూవుంటుంది, ఏం పని చేస్తాడో తెలీదుగాని, నాకళ్ళెదురుగా రెండు

మూడుసార్లు మనియార్డరు అందుకున్నాడు. విశాఖపట్టణంలో తనకు ఇల్లు ఉందని ప్రతినెలా అద్దె ఐదువందల దాకా వస్తుందని, చెప్పాడు.

ఆ నవ్వు నాకు ఎంత కంపరంగా ఉన్నాగాని, నా హృదయాన్ని యెంతో బాధ్యతగా పెంచి పెద్దచేసి చదువు చెప్పిస్తున్నాడంటే నాకు పూజ్యనీయుడే!

రాఘవులు సమాధానం చెప్పకుండా నవ్వాడంటే లోపలే వుండి వుంటుంది. నేనూ నవ్వి లోపలకు నడిచాను.

నిర్మల వాళ్ళది చిన్న ఇల్లు! మొత్తం అన్నిటికి కలిపి నాలుగు గదులు మాత్రమే! అద్దె వందరూపాయలపైనే ఇస్తున్నారు. వాటిల్లో నిర్మలకు ఒక రూమే ప్రత్యేకంగా కేటాయించబడివుండ. గదికి ఒక ప్రక్కగా బెడ్ ఉంది. బెడ్ కు ఎదురుగా కిటికీ! దానికి ప్రక్కనే రీడింగ్ టేబిల్ వుంది. దానిపైన నిర్మల బుక్స్ ఉంటాయి.

గదిలో రెండు గాడ్రెజ్ ఛేర్స్ ఉన్నాయి. కిటికీలో మనీప్లాంటు ఉంది. అది నా కళ్ళముందే రోజురోజుకీ పెరుగుతోంది. మా ప్రేమ కూడా దానిగానే నిముష నిముషానికీ బలపడుతోంది.

నిర్మల మంచంమీద కూర్చుని చదువుతోంది. నన్ను చూడగానే పుస్తకం మూసి చిరునవ్వు నవ్వి లేచి నిలబడింది.

“సారీ, నిర్మలా! నిన్ను డిస్టర్బ్ చేసినట్టున్నాను” అన్నాను కొంచెం బాధగా.

“సారీ ఎందుకు? ఈ చదువు అంతా మీకోసంకాదా? ఎంత చదివినా మీకు సేవచేయుటమే కదా నా జీవిత లక్ష్యం!” ప్రేమగా అన్నది నిర్మల.

నేను నిర్మలమైన నిర్మల కళ్ళల్లోకి చూస్తూ కుర్చీలో కూర్చున్నాను. ఈరోజు నిర్మల మరీ అందంగా కనిపిస్తోంది. గోల్డుస్పాటు కలర్ మ్యాచింగ్ డ్రెస్‌లో ఉష స్సులా వెలిగిపోతోంది. చేపపిల్లలాంటి ఆసోగకళ్ళల్లో నా జీవితాన్ని బంధించి ఆజ్ఞాపించగల మెరుపులున్నాయి. ఆ పొడవాటి కురులలో నన్ను శాశ్వతంగా కట్టిపడేసే ఏదో తెలీని అజ్ఞాత ఆకర్షణ వుంది. ఆ బలమైన పొడవాటి తెల్ల చేతులలో నన్ను లాలించగల నేర్పు ఉంది. ఆ విశాలమైన ఒడిలో నేను శాశ్వతంగా నిద్రపోవాలనిపిస్తోంది. ఆమె గుండెలలో ప్రతి నిముషం ఉయ్యాల ఊగాలనిపిస్తోంది. ఆ సన్నటి గోల్డుచెన్ స్థానంలో పసుపు తాడు వేయాలనిపిస్తోంది.

"ప్రసాద్! యేమిటి అలా చూస్తున్నారు? రోజా క్రొత్తేనా?" చిలిపిగా నవ్వుతూ అంది.

ఆ నవ్వులోని మృదుమధుర శబ్ద తరంగాలు నా హృదయాన్ని మీటుతున్నాయి.

"నిర్మలా! నువ్వు ఎప్పుడూ నా కళ్ళకు నూతన వధువులానే కనిపిస్తావు. నిన్ను శాశ్వతంగా నా దాన్ని చేసుకుని ప్రతిక్షణం చూసుకునేవరకు నాకు మనశ్శాంతి ఉండదు."

"ఎందుకంత వర్రీ అవుతారు? ఇంకో రెండు నెలల్లో ఎగ్జామ్స్ అయిపోతాయిగా."

అమాయకంగా అంటున్న నిర్మల మాటలు నాకు నవ్వును తెప్పించాయి. ఈ విషయం మా నాన్నకు తెలిస్తే ఎంత గొడవ అవుతుందో నేనూహించగలను. ఈ అమాయకురాలికి ఇంకా అంత అనుభవం ఎక్కడుంది?

"మామయ్యకూతురు సరోజ వచ్చింది" మెల్లిగా

చెప్పాను.

కొన్ని క్షణాలు నిర్మల ముఖంలో రంగులు మారడం గమనించాను. దీనికే ఇలా అయిపోయింది. ఇక మామధ్య నున్న సంబంధం తెలిస్తే ఎంతగా అసహ్యించుకుంటుందో? నిర్మలది సున్నిత స్వభావం! పరిస్థితులను తట్టుకోగలిగే ఆత్మస్థయిర్యం ఇంకా అలవడలేదు.

నేను చెప్పినదానికి మౌనంగా వుండిపోయింది.

"నిర్మలా! ఇంకొద్ది రోజులలో మన విషయాన్ని నాన్నతో చెబుతాను. ఆయన ఉద్దేశ్యం ఏంటో తెలిసి పోతుంది" చెప్పాను.

నిర్మల ముఖంలో నీలినీడలు చోటుచేసుకున్నాయ్. ఆ కళ్ళల్లో ఏదో తెలీని భయం లీలగా కనిపిస్తోంది. బెదిరి పోయే లేడి గుర్తుకువచ్చింది నాకు.

"ప్రసాద్! నేను మా కుటుంబం ఏ స్థితిలో ఉన్నామో మీకు తెలుసు! మీరు మా కంటే ఎన్నో రెట్లు ధనవంతులు. చాలామంది పెద్దలు వాళ్ళ పిల్లల ప్రేమల్ని డబ్బుకోసం ఆడే నాటకాలుగా చిత్రిస్తారు. ఆ వయసులో వాళ్ళకు హృదయాల్ని అర్థం చేసుకునే విశాలభావం ఉండదు. అందుకే నాకు కొంచెం భయంగా వుంది" విచారంగా అన్నది నిర్మల.

"నిర్మలా! భవిష్యత్తు ఏంటో మనం చెప్పలేం! కాని, నేను నిన్ను త్వరలోనే పెళ్ళి చేసుకోవటంలో మాత్రం ఎటువంటి సందేహంలేదు. నేను రేపు ప్రొద్దున్నే మా నాన్నతో మాట్లాడుతాను. ఆయన అంగీకరించనిపక్షంలో మనం రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుందాం."

నిర్మలకు ధైర్యం చెప్పటానికి ఆ మాటలు అన్నానే గాని- నాకు మాత్రం ఈ వ్యవహారం అంత తేలికగా

ముగుస్తుందనే నమ్మకం లేదు.

"ప్రసాద్! నేను నీకు భార్యగా అవడానికి అదృష్టం లేనిరోజు నాకీ జీవితమే అనవసరం! నీకు ఉపయోగపడని ఈ నా శరీరం బూడిద కావలసిందే!"

నిర్మల బేలగా మృదువుగా అంటున్న మాటలలో నాకు దృఢనిశ్చయం స్పష్టంగా వినిపిస్తోంది.

"నిర్మలా! మన జీవితాలను గాలిపటాలుగా ఊహించ లేకపోతున్నాను. నువ్వు నిశ్చింతగా ఉండు! రేపు ప్రొద్దున్నే మా నాన్నగారితో మాట్లాడుతాను."

టైమ్ చూశాను. నేను వచ్చి ఎక్కువసేపు కాక పోయినా, నిర్మల చదువుకు ఆటంకం అనే ఉద్దేశ్యంతో లేచి నిలబడ్డాను.

"అమ్మగారు ఎక్కడికెళ్ళారు?"

"గుడికి."

"వస్తా నిర్మలా! నువ్వు మనసులో దిగులేమీ పెట్టుకో కుండా చదువు! రేపు ఈ పాటికి నీకు గుడ్ న్యూస్ తెస్తాను." కళ్ళతోనే నవ్వి బయటకు నడిచాను.

3

"ఎక్కడికి వెళ్ళావు బావా? సాయంత్రం సినిమాకు వెడదామనుకున్నాను. నీకోసం ఎదురుచూసి మాను కున్నాను" గారంగా అడుగుతున్న సరోజను చూస్తుంటే గుండెల్లో ఏదో తెలీని గుబులుగా ఉంది.

స్కూటరు లాక్ చేసి, కీచైన్‌ను చేతిలో తిప్పుకుంటూ సరోజదగ్గరకు వచ్చాను. సరోజ కళ్ళు నన్ను శల్య పరీక్ష చేస్తున్నాయి. నేనూ సరోజ అవయవాలను శల్య పరీక్ష చేస్తున్నట్టుగా చూస్తున్నాను. మా ఇద్దరి చూపులు కలుసుకున్నాయి.

"పాసిబుల్! సెకండ్ షోకి వెడదాం! ఏమంటావ్?"
సరోజకు ఇంకొంచెం దగ్గరగా జరిగాను. మత్తైన సువాసనలు గుండెల్లో దూరి శరీరం గాలిలో తేలిపోయేట్లు చేస్తున్నాయి.

"నీ ఇష్టం!" చెప్పి లోపలకు వెళ్ళింది సరోజ.

భోజనాలు ముగించేసరికి ఎనిమిదిన్నర అయింది.

చలిగాలి వేస్తుండటంవలన స్కూటర్ మీద వెళ్ళాలని పించడంలేదు. థియేట్రు నాన్నగారు తీసుకెళ్ళారు. ఆయన క్లబ్ నుండి రావాలి!

సరోజ, నేను, అమ్మ వరండాలో కుర్చీలు వేసుకుని కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాము.

తొమ్మిదింబావుకు నాన్నగారు వచ్చారు. పనికుర్రాడు వెళ్ళి గేటు తీసాడు. కారు పోర్టికోలో ఆగింది.

డ్రైవరు నాన్నగారి బ్రీఫ్ కేస్ తీసుకుని లోపలకు వెళ్ళాడు. ఆయన వరండాలోకి రాగానే మేం లేచి నిల బడ్డాం.

"నాన్నగారూ! నేనూ, సరోజ పిక్చరుకు వెడతాం" చెప్పాను సరోజవేపు ఓరగా చూస్తూ.

నాన్నగారు గుంభనంగా నవ్వుతుని, "అలాగే బాబూ! కారు తీసుకెళ్ళు! జాగ్రత్తగా వెళ్ళిరండి" చెప్పి లోపలకు నడిచారు. అమ్మ ఆయనను అనుసరించింది.

అభిరామి థియేటరులో ఆడుతున్న 'ఫియర్ ఓవర్ ది సిటీ'కి వెళ్ళాం. పిక్చరు వదిలేసరికి పన్నెండయింది.

"అంత ఘోరంగా ఆడవాళ్ళను ఎలా చూపగలి గాడో" పిక్చరులో విలన్ని గుర్తుకు తెచ్చుకుంటూ అడిగింది సరోజ.

నేను నవ్వాను.

"అదంతా కేవలం సినిమాకోసం నటన మాత్రమే! నిజ జీవితంలో అలా జరుగదు, అందులోను మన ఇండియాలో అసలు జరగదు" చెప్పాను యాక్సిలేటరు నొక్కుతూ.

ఇంటికి చేరుకునేసరికి పన్నెండు ఇరవై అయింది.

శరీరం అలసిపోయినట్లయింది. పని కుర్రాడు తలుపులు వేస్తున్నాడు. నా గది మేడపైన వుంది. అమ్మగది, నాన్న గది క్రిందే వున్నాయి.

సరోజకూడ క్రింద గదిలోనే వుంటోంది. నేను ముందే చెప్పడంలో సరోజ డ్రెస్ మార్చుకుని పైకి వచ్చేసింది. ఇంట్లో అంతా నిద్రపోతున్నారు.

సరోజ లోపలకు రాగానే రూమ్ తలుపు వేసాను. సరోజ నా వంక చూస్తోంది. నాలోని కామం నన్ను నిలువునా దహించివేస్తోంది. నిజంగా ఎంత సుఖం! ఈ సుఖంమీద ఆధారపడే ఈ లోకం మొత్తం నడుస్తోంది. పరుగెత్తుతోంది. ఆగి విశ్రాంతి తీసుకుంటోంది. అదే లేక పోతే చలన రహితమవుతుందేమో!

సరోజ శరీరంకూడా బుసలుకొడుతోంది.

కాలం ఎలా గడిచిపోయిందో తెలియదు. టైమ్ రెండున్నర అవుతోంది.

నా ప్రక్కనే సరోజ నిద్రపోతోంది. లేపి క్రిందకు వెళ్ళిపొమ్మని చెబుదామని రెండుసార్లు పిలిచాను. లాభం లేకపోయింది. ప్చ్! సరోజ ఎప్పుడూ ఇంతే! మాట్లాడుతూనే నిద్రపోతుంది. ఇంకా ఎక్కువసార్లు ప్రయత్నిస్తే మేలుకొనేదేమో గాని నా కళ్ళు అలసటతో, నిద్రాదేవి కల్పించిన మైకంతో వాలిపోతున్నాయి.

తెల్లవారుఝామున లేపి పంపవచ్చు అనే ధీమాతో

కళ్ళు మూసుకున్నాను. నాకు తెలీకుండానే గాఢనిద్ర లోకి జారుకున్నాను.

అమ్మ నన్ను పిలుస్తున్నట్టు, తలుపులు కొడుతున్నట్టు లీలగా కలలో వినిపిస్తున్నట్టుగా వుంది. కళ్ళు తెరుద్దామని, మళ్ళీ మత్తుగా అలాగే పడుకుని ఉండిపోయాను. కొంచెంసేపు తరువాత అమ్మ పిలవడం ఆగిపోయింది 'కల' అయివుంటుంది అని నాకు నేను సమాధానం చెప్పుకుంటూ మళ్ళీ నిద్రలోకి జారిపోయాను.

4

"ప్రసాద్! నాన్నగారు నీతో మాట్లాడాలట!" ప్లేటులో ఇంకో పూరి వేస్తూ చెప్పింది అమ్మ.

నేను తలూపి ఆలోచిస్తుండిపోయాను. ప్రొద్దుట్నుంచీ సరోజ కనపడలేదు. ఏడున్నరకు నేను నిద్రలేచి చూస్తే తలుపులు ఓరగా వేసి ఉన్నాయి. సరోజ గదిలో లేదు. సరోజ ఎప్పుడు వెళ్ళిందో ఊహించలేకపోతున్నాను. తెల్లవార్లూ నా ప్రక్కనే వున్నట్లు లీలగా మెదులుతోంది. నేను కలగా ఊహించుకున్న అమ్మపిలుపు నిజమేనేమో! అలా అయితే కొంప మునిగినట్లే!

నేను ఈ రోజు సరోజతో నిజం చెప్పి నా దారికి అడ్డు రావద్దని వేడుకుందామనుకున్నాను. సరోజ మనస్తత్వం నాకు బాగా తెలుసు! తప్పకుండా ఒప్పుకుంటుంది. కాని, అమ్మకు మా మధ్యనున్న సంబంధం తెలిసిపోతే...ఇప్పుడేం చేయాలి? అమ్మ ముఖభావం చూసిన కొద్దీ నాలో అనుమానం పెరుగుతోంది. మనసంతా బరువుగా అయిపోయింది.

తింటున్న పూరీని మధ్యలో ఆపి బేసిన్ దగ్గర చేతులు కడుక్కొని నాన్నగారి గదికి వెళ్ళాను.

ఆయన సోఫాలో కూర్చుని పేపర్ చదువుతున్నారు. నా బూట్స్ చప్పుడు విని తలెత్తి చూశారు.

ఒక్క క్షణం ఆయన కళ్ళల్లోకి చూశాను. కాని, ఆయన మొహంలోని భావాన్ని అర్థం చేసుకోలేక పోయాను.

సోఫా ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని టీపాయ్ మీదున్న పేపర్ అందుకున్నాను.

"ప్రసాద్! నీ ఎగ్జామ్స్ ఎప్పుడు?" అడిగారు.

"ఇంకో నెల రోజులున్నాయి."

"ఈ నెలలో మంచి ముహూర్తాలున్నాయట! నేను వెళ్ళి మామయ్యతో మాట్లాడి వస్తాను."

నా గుండెల్లో రాయి పడింది. నేనూహించిన క్లిష్ట పరిస్థితి ఎదురయింది. నా మనసులోని ఉద్దేశ్యం చెప్పడానికి ధైర్యం చాలడంలేదు.

"ఏమంటావ్?" ఈ సారి ఆయన కంఠంలో భయంకరమైన గంభీరత తొంగిచూస్తోంది.

"అబ్బే, అదేమీ లేదు. పరీక్షలయిన తరువాత..."

"నీ రిజల్ట్స్ ఎలా వున్నా బాధ లేదు. ఎలాగూ పై చదువులు చదవడంలేదుకదా! పెళ్ళిచేసుకుని ఈ బిజినెస్ అంతా చూసుకో! నేను ఇంట్లోనే వుండి నీకు సలహాలు ఇస్తుంటాను."

"ఇప్పుడే...అంత త్వరగా" నాకు నోరు పెగలటం లేదు. శరీరంలో సన్నగా ఒణుకు ప్రారంభమయింది.

"ప్రసాద్! డొంక తిరుగుడు వద్దు! నీ మనసులో ఉద్దేశ్యమేమిటో త్వరగా చెప్పేయి."

నాలో ఏదో తెలీని ధైర్యం తెగువ వచ్చేస్తున్నాయి. నేను ఈ క్షణంలో భయపడితే—?

"నాన్నగారూ! నేనొకమాట చెబుతాను. మీరు సీరియస్‌గా తీసుకోకూడదు" అభయం కోరుతున్నట్టుగా అడిగాను.

"చెప్పు!" ఆయన కంఠంలో అభయమిచ్చిన సూచన లేమీ లేవు.

"నేను నిర్మల అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాను. మా కాలేజీలోనే చదువుతోంది. చాలా మంచిపిల్ల!... ఆ అమ్మాయికి మాటకూడ ఇచ్చాను" ఎలా చెప్పానో నాకే తెలీడంలేదు.

పేపర్ చూస్తున్నాను. కళ్ళకు అక్షరాలు అలుక్కుపోయినట్లు కనిపిస్తున్నాయి. చెవులు ఆయన చెప్పే మాటలకోసం శ్రద్ధగా ఆరాటపడుతున్నాయి.

నిశ్శబ్దంగా వుంది!

పేపర్‌లోంచి ఓరగా ఆయన మొహంవేపు చూశాను. తెల్లగా ఉండే ఆయన మొహం కందగడ్డలా అయింది. తీక్షణంగా శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్నారు.

ఆ నిశ్శబ్దం నాకు చాలా భయంకరంగా వుంది. లేచి వెళ్ళి పోదామనిపిస్తోంది. కాని లేవడానికి కాళ్ళు నా స్వాధీనంలో లేవు.

"ఆ అమ్మాయి వివరాలేమిటి?" నేనూహించిన దానికంటే కఠినంగా, గంభీరంగా వుంది ఆ కంఠం!

చెప్పాను-

అంతా శ్రద్ధగా విన్నారు. నాలో ఏదో చిన్న ఆశ తళుక్కుమని మెరుస్తోంది.

"అయితే ఇప్పుడేం చేయదలుచుకున్నావ్."

ఆయన కంఠంలో భయం గొలిపే ప్రశాంతత.

"సరోజకు ఎక్కడైన మంచి సంబంధం చూసి పెళ్ళి

చేద్దాం!" ఎందుకనో యీ మాట నాకే అహాస్యంగా ఉంది.

"నిర్మల వాళ్ళ గురించి వివరాలు తృప్తిగా లేవు..." అన్నారు.

"నాన్నగారూ! నిర్మల లేకపోతే నేను ప్రాణాలతో వుండటం అసంభవం! నిర్మలను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. దయచేసి నా జీవితాన్ని త్రుంచివేయకండి" ఎంతో గంభీరంగా చెబుదామనుకున్న నా మాటలలో ఏడుపు తొంగిచూస్తోంది.

"బాబూ! ఏ తండ్రీ తన బిడ్డ భవిష్యత్తు నాశనం చేయడు. అయితే ఇంకొక తండ్రి హృదయం బ్రద్దలవుతుంది అని తెలిసీ ఊరుకోలేడు. మీ మామయ్య చాలా మంచివాడు. అభిమానంగా బ్రతుకుతున్నాడు. మనమంటే ప్రాణాలుకూడా ఇస్తాడు. నువ్వు ప్రేమించడం తప్పు అనడంలేదు. నువ్వు ప్రేమించిన అమ్మాయి ఏ కులంలో పుట్టినా, ఏ జాతిది అయినా నేను ఒప్పుకుంటాను. కాని, యిప్పుడు పరిస్థితులు చేయిదాటిపోయాయి."

"ఏమిటా పరిస్థితులు?" ఉక్రోషంగా అడిగాను.

"ప్రొద్దున్నే మీఅమ్మ మిమ్మల్నిద్దరినీ నిద్ర లేపింది" ఆ మాట ఆయన మెల్లిగా అన్నా నా హృదయంలోకి సూటిగా ప్రవేశించి బలంగా గుచ్చుకుంది.

నేను అనుకున్నంత ఐపోయింది. ఏది రహస్యంగా ఉంచాలనుకున్నానో అదే కొండంత వెలుగుతో నా ముందు వికృతంగా నాట్యమాడుతోంది. నా అదృష్టం క్షణికమైన కామోద్రేకానికి బలైపోతోంది. నిన్న ఒక్క రోజు నన్ను నేను నిగ్రహించుకున్నా నా జాతకం

ఇంకోలా ఉండేదేమో!

ఇప్పుడేం చెప్పను? ఎలా సమర్థించుకోను?? నిర్మలను దక్కించుకునే దారి ఏది???

న్యాయమో, అన్యాయమో! నిర్మలను మాత్రం నేను వదులుకోలేను. నిర్మల అపురూప సౌందర్యం నా నర నరాల్లోనూ, ప్రతి రక్తపుబిందువులోనూ ప్రతిబింబిస్తూ నన్ను నిర్మలకు దాసుడిని కమ్మంటోంది. రేపు సరోజను చేసుకుని రోజూ నిర్మలను గుర్తుకు తెచ్చుకుని బాధపడే కంటే, వీళ్ళందరినీ వదిలేసి నిర్మలను చేసుకోవడమే మంచిది.

"క్షమించండి! నేను నిర్మలను తప్ప వేరేవాళ్ళను పెళ్ళి చేసుకోలేను," దృఢంగా చెప్పేసాను.

"మరి సరోజను ఏం చేసుకుంటావ్?" వ్యంగ్యంగా అడిగారు.

ఈ ప్రశ్నకి నేను సమాధానం చెప్పలేను. మౌనంగా ఊరుకున్నాను.

"ప్రసాద్! నీవు అంత దృఢ నిశ్చయానికి వచ్చిన తరువాత నేను ఒక నిర్ణయానికి రావడం మంచిది. నువ్వు చదువుకున్నంతవరకు చదువు చెప్పిస్తాను. ఈ ఆస్తి మొత్తం సరోజ పేరుమీద వ్రాసేస్తాను. నీ లాంటివాడిని కన్నందుకు బాధ్యతగా నీ కాళ్ళమీద నీవు నిలబడేవరకు పోషిస్తాను."

ఆయన మాటకు యెంత విలువ ఇస్తారో, అలాగే ఆ మాటకూడా అంత ఖచ్చితం!

చిన్నప్పటినుంచీ లేమి రుచి యెటువంటిదో నాకు తెలీదు. కనీసం ఇటువంటిది అని కూడ నేను ఎప్పుడు ఊహించలేదు. అయినా నిర్మల అందంముందు ఈ ఆస్థి

ఒక లెక్కా?

"సరే! మీ నిర్ణయం అలాగే అమలుపరచుకోవచ్చు. నేను చెప్పగలిగింది అంతే!"

లేచి నిలబడ్డాను. ఇక నాన్నగారితో ఈ రకమైన సంభాషణను పొడిగించడం నాకు ఇష్టంలేదు.

నాన్నగారు కళ్లు మూసుకుని వెనక్కు వాలారు.

నేను గబగబ బయటకు వచ్చాను. సరోజ కాఫీకప్పుతో ఎదురువచ్చింది. సరోజ చిరునవ్వు నవ్వుతోంది. ఒకప్పుడు ఆ నవ్వు నాలో కామజ్వాలలు, ప్రేమజ్వాలలు రగిలించింది. కాని — ఈనాడు ఆ నవ్వు అగ్నిజ్వాలలు రగిలిస్తోంది.

"బావా! కాఫీ తాగడం మరచిపోయావ్!" కప్పు అందించింది.

కాని, నేను అందుకోలేదు. రెండుక్షణాలు క్రూరంగా సరోజ కళ్ళలోకి చూశాను. నా కళ్ళలోకి చూసిన సరోజ కళ్ళలో బెదురు తళుక్కుమంది. వేగంగా నడుస్తూ పోర్టికోలోకి వచ్చి, స్కూటర్ బయటకు తీసాను.

5

"...మా నాన్నగారు చెప్పిన నిర్ణయం విన్నారుగా! ఇక మీ నిర్ణయాలుకూడ చెప్పండి" చెప్పటం అపి అందరి వైపు ఒకసారి దృష్టి సారించాను.

"బాబూ! ఏ తండ్రీ కన్నకొడుక్కి అంత ద్రోహం చేయడు. ఆ కోపంలో అలా అంటారు తప్పితే అంత పని చేయలేరు. ఏది ఏమైనా, నీ డబ్బుకన్నా నీవే మాకు బంగారానివి! ఆస్తిపోతే పోయిందిలే, నువ్వు మాకు అల్లుడివి ఐతే చాలు! పైగా మా అమ్మాయి తన ఆశలన్నీ నీ మీదే పెట్టుకుంది. ఏంచేసినా సరే నీ యిష్టం" అన్నది

సుభద్రమ్మ.

ఆమె మాట వింటుంటే నాకు గర్వంతో, ఆనం దంలో నోట మాట రావడంలేదు. ఈవిడ ఆప్యాయతలో అందరినీ మరచిపోగలననిపిస్తోంది.

"నిర్మలా! నీ అభిప్రాయం...?" అడిగాను.

"మీ ఇష్టం...మీరు ఎలా చేసినా నాకు సంతో షమే!" మందస్వరంతో అంది.

"అయితే రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్ళికి ఏర్పాటుచేసి వస్తాను."

అందరూ తలలూపారు.

రాఘవులుతో సెంటర్ కొచ్చాను. ఇద్దరమూ 'రెయిన్ బో' బార్ వేపు నడిచాము. అప్పుడప్పుడు నేనూ, రాఘవులూ బార్ కొచ్చి తాగుతూంటాం. మొదట్లో అతన్ని మచ్చిక చేసుకునేందుకు ఈ బార్ కి తీసుకొచ్చే వాడిని. ఆ తరువాత అలవాటయిపోయింది.

బార్ లో డిమ్ లైట్స్ వెలుగుతున్నాయి. మనుషులు చాలా మంది వున్నా మెల్లిగా మాట్లాడుకుంటున్నారు. ఫోర్క్స్, స్పూన్స్ చప్పుళ్ళు వినబడుతున్నాయి.

బేరర్ వచ్చాడు. విస్కీకి ఆర్డర్ ఇచ్చి, నేనూ రాఘవులూ సిగరెట్స్ ముట్టించాం.

"ప్రసాద్! పెళ్ళి చేసుకున్న తరువాత నిర్మలను ఎలా పోషిస్తావ్?"

ఉలిక్కి పడ్డాను ఈ ప్రశ్న ఇంతవరకూ నాకు తట్ట లేదు. నిజమే, ఎలా పోషించగలను? నా చదువుముగించి, ఏదైనా ఉద్యోగం చూసుకునేంతవరకూ ఎలా పోషిం చాలి? ఇంత ఖరీదైన జీవితానికి అలవాటు పడిన నేను ముందు ముందు ఎలా జీవించగలను?

"ప్రసాద్! బాధపడకు! నీకు ఉద్యోగం వచ్చేవరకు నిర్మల ఏదైనా ఉద్యోగం చేస్తుందిలే!" ఊరడిస్తున్నట్టు అన్నాడు రాఘవులు.

"స్టాపిట్" అరిచాను.

అందరూ మావైపు ఆశ్చర్యంగా చూశారు.

నా అభిమానం పూర్తిగా దెబ్బతింది. మా కుటుంబం తరతరాలుగా ఎంతో వున్నతమైంది. ఆడవాళ్ళు ఉద్యోగం చేయడం, దానిమీద ఆధారపడి మగవాళ్ళు బ్రతకడం అంటే ఏమిటో నేను కలలో వూహించలేను సహించలేను కూడా!

నిర్మలను పెళ్ళి చేసుకుని హాయిగా హనీమూన్‌కి వెళ్ళి రావాలనుకున్న నాకు ఇలాంటి పరిస్థితి ఎదురయింది. పాపం! రాఘవులు కావాలని నన్ను అవమానించడం లేదు. పరిస్థితి ఎత్తిచూపిస్తున్నాడు. అతనికి ఆ మాత్రం బాధ్యతవుంది అని నేను అర్థం చేసుకోగలను.

మనసంతా భవిష్యత్తు గురించి అల్లకల్లోలమై పోయింది. ఆస్తి దక్కదని తెలిసిన కొన్ని గంటలలోనే ఇంత మానసిక వేదన అనుభవించాల్సి వచ్చింది. ఇక జీవితంలో ఎంత భయంకరమైన వేదనకు గురికావాలో... ఈ భయంకర పరిస్థితుల్లో ఏం చేయగలను? నాన్నగారి మనసు మారదు. ఆయన కొడుకుని అవడంతో నా మనసూ అంతే!

రాఘవులుని అడిగాను ఏదైనా వుపాయం చెప్పమని.

రాఘవులు నవ్వాడు. "నేను చెప్పగలను, కాని, అది విని, ఆచరించే ధైర్యం, తెగువ నీలో వున్నాయా?" అడిగాడు.

నా అహం దెబ్బతింటోంది.

విస్కీ, సోడా, చిప్స్ టేబిల్ మీద వాలాయి. విస్కీ రెండు గ్లాస్‌లలో పోసి సోడా కలిపాను.

పదినిముషాలు గ్లాస్‌ని ఖాళీచేస్తూ మౌనంగా వుండి పోయాం.

శరీరం మొద్దబారటం మొదలైంది. నిషా మెదడుని స్వాధీన పరచుకుంటోంది. చిప్స్ నములుతూ మరో సిగ రెట్ వెలిగించాను.

"రాఘవులు! ఈ లోకంలో ఎవ్వరూ శాశ్వతంగా వుండిపోలేరు. మనం చచ్చిపోవడం అనేది తప్పనిసరిగా జరిగేదే! బ్రతికిన ఈ కొద్ది కాలంలోనూ ఆనందంగా సుఖాలనుభవిస్తూ జీవించి చచ్చిపోవాలనేది నా తత్వం! ...నేను నిర్మల కోసమే జీవిస్తున్నాను. నిర్మలా – నేను సుఖపడటానికి ఏమైనా చేస్తాను." ఆవేశంగా చెప్పాను.

"అయితే సరి! నీ అభిప్రాయలకు సరిపోయే ప్లాన్ చెబుతాను విను. చేయగలిగితే నే...బలవంతం ఏమీ లేదు."

రాఘవులు రెండు గుటకలు వేసి సిగరెట్ వెలిగించి, మంద స్వరంతో చెప్పటం మొదలు పెట్టాడు.

6

రిజిస్ట్రార్ ఆఫీస్‌లో నిర్మలతో నా పెళ్ళి అతి నిరాడంబరంగా జరిగిపోయింది.

పెళ్ళికి ఎవరినీ పిలువలేదు. కనీసం స్నేహితులను కూడా పిలవడానికి భయం వేసింది. ఎవరైనా ఈ విషయం తెలుసుకుని ప్రచారం చేశారంటే నా ప్లాన్ చెడిపోతుంది.

నిర్మల తరఫున కూడా ఎవరూ రాలేదు. సుభద్రమ్మ, రాఘవులు మాత్రమే వచ్చారు. రాఘవులు ఓ ఫొటో

గ్రాఫర్‌ని పిలుకుని వచ్చి ఫోటోలు తీశాడు.

నిర్మల లాంటి సౌందర్యరాశి నా స్వంతం అనుకుంటుంటేనే మనసు ఆనందంతో గాలిలో తేలుతుంది. ప్రస్తుతం నా అంత అదృష్టవంతుడు ఎవడూ లేడేమో! ఈ రోజుల్లో ఎంతమంది ప్రేమికులు పెళ్ళి చేసుకోగలుగుతున్నారు? ఈ క్షణంనుండి నిర్మల బరువు బాధ్యతలు నావే! ఈ బాధ్యతలో ఎంతో హాయివుంది.

పెళ్ళి అయిన తరువాత అందరం నిర్మల ఇంటికొచ్చాం!

పెళ్ళి కాకముందు ఎంతో ఫ్రీగావుండే నిర్మల ఇప్పుడు ఎంతగానో సిగ్గుపడుతోంది. ఆ సిగ్గులో మరింత అందంగా కనబడుతోంది.

భోజనాలు అయిన తరువాత నిర్మల నేనూ ఒంటరిగా మిగిలాం. మెల్లిగా నేనూ, రాఘవులు వేసుకున్న ప్లాన్ గురించి చెప్పాను.

"ఇందులో మనకేమీ ప్రమాదం వుండదు కదా!" భయంగా అడిగింది.

నాకు నవ్వు వచ్చింది. అందుకేనేమో స్త్రీలను అబలలుగా చిత్రిస్తారు రచయితలు అనిపిస్తోంది. ఇందులో భయపడాల్సిన అవసరం ఏముంది? ముందు ప్రమాదంగా కనిపించినా ఆ తరువాత దొరికే సుఖాలను తలుచుకుంటే ఇలాంటివి ఎంతమాత్రమూ ప్రమాదాలుగా అనిపించవు. అదే విషయాన్ని నిర్మలకు వివరించి చెప్పాను నా కౌగిట్లోకి తీసుకుంటూ.

"ఏమో! మగవారు మీరు వున్నారు. నాకు ఆలోచించాల్సిన అవసరం ఏముంది? మీకు మంచిది అనిపిస్తే చేయండి..." అన్నది నిర్మల నన్ను పెనవేసుకుపోతూ.

"నాన్నగారూ! మీ ఇష్ట ప్రకారమే కానివ్వండి. సరోజను నేను పెళ్ళి చేసుకుంటాను."

ఈ మాట అంటున్నప్పుడు కొంచెం గిల్టీగా ఫీల్ అయ్యాను. ఆయన మొహంలో ఏ భావమూ కనబడటం లేదు. ఒకసారి నేను ఒప్పుకోలేదు. ఈసారి ఈయన పంతం కొద్దీ ఒప్పుకోకపోతే నా భవిష్యత్తుకి చాలా ప్రమాదం! నేను వేసుకున్న పథకం ఈ విషయం మీదే ఆధారపడి వుంది. పైగా విల్లుకూడ సరోజ పేరు మీద వ్రాయడం అయిపోయింది. ఈయన నన్ను నమ్మగలగాలి! కాదు, ఈయన నమ్మేట్టు నేను నటించగలగాలి!

"నా ఇష్టం ఏముంది? ముందు నీకు ఇష్టముండాలి కదా!" గంభీరంగా అన్నారు అక్వేరియంలోని చేపలను చూస్తూ.

"నాకు ఇష్టమే!" అంతకంటే ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు.

"అదే అడుగుతున్నాను. ఆస్తిమీద ఇష్టమా? లేక సరోజమీద ఇష్టమా? ఆస్తి పోతుందని బలవంతంగా ఒప్పుకుంటున్నావా?"

అవమానంతో ఒక్కసారి భగ్గుమంది నా హృదయం! నా తండ్రి దగ్గర, నా ఆస్తికోసం ఇలా దోషిలా నిలబడి అర్థం లేని సంజాయిషీలు ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందంటే, దానికి కారణం—ఆ సరోజే!

సరోజ మీద కసి, ద్వేషం పొంగుతున్నాయి.

"మీరు ఎలా అనుకున్నా బాధలేదు. కాని, సరోజ లాంటి అమాయకురాలిని మాత్రం మోసం చేయలేను. నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను. మీకు అంతగా అనుమానముంటే మీ ఆస్తిని ఏ అనాథ

కుడిలో వ్రాయండి. నాకు అభ్యంతరం లేదు.”
చెప్పాను.

ఈ మాటమీద ఇంకేమైనా అడిగి, నిన్ను ఇరకాటంలో పెట్టగల సమర్థుడు ఆయన! వెంటనే నారూమ్‌కు వచ్చేసాను.

సిగరెట్ వెలిగించి బెడ్ మీద వాలాను. మనసంతా ఏమిటోగా అవుతోంది. నిర్మల సాన్నిధ్యంలో అయితే నా బాధలన్నిటినీ మరచి పోగలను. ఎప్పుడు బేవార్సుగా కనబడే రాఘవులు నాకు మార్గదర్శకుడు అవుతాడని, నేను ఏనాడూ ఊహించలేదు. మనం ఊహించనివి జరగటమే జీవితమేమో!

ప్రొద్దున్నే అమ్మ దగ్గరకూడ ఈ విషయం గురించి చాలాసేపు వాపోయాను. ఆవిడ నమ్మేసింది. తన జీవితంలో ఇంతవరకు అంత సంతోషకరమైన వార్త వినలేదట! నాన్నగారిని ఆవిడ మార్చగలదు. నాకు ఆ నమ్మకం వుండటంతోటే సంభాషణను అట్టే పొడిగించకుండా వచ్చేసాను.

ఆలోచనల్లో సిగరెట్ ఆరిపోయింది. అగ్గి పెట్టె కోసం టేబిల్ దగ్గరకు వెళ్ళాను. గిరీష్ ఇచ్చిన శుభలేఖ వుంది! ప్రొద్దున్నే వచ్చి, ఇచ్చి వెళ్ళాడు. అందరినీ మరీ మరీ రమ్మని చెప్పాడు.

గిరీష్ నాకు క్లోజ్ ఫ్రెండ్! వాడి పెళ్ళి ఇంకో నాలుగు రోజులలో, అంటే జూలై పన్నెండవ తారీఖు రాత్రి “గాయిత్రి కళ్యాణ మండపం”లో జరగబోతోంది. వాడు నాతో ఎంత క్లోజ్‌గా వున్నా కొన్ని కొన్ని విషయాలు వాడిదగ్గర చర్చించను.

సిగరెట్ వెలిగించుకుంటూ ఆ శుభలేఖనే చూస్తూ

న్నాను. అది నాకు శుభం చేకూర్చేదిలా వుంది. నేను చూడబోయే స్వర్గానికి ఆ శుభలేఖ అనుమతి పత్రం!

టైమ్ రెండున్నర అవుతోంది.

ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌లో పెట్టి బెడ్‌మీద వాలిపోయాను.

నిద్ర లేచేసరికి ఐదున్నర కావొస్తోంది. బద్ధకంగా ఒళ్లు విరుచుకుని కిటికీ దగ్గరకు వెళ్ళి, కర్టెన్ తొలగించాను. సీరెండ పడుతోంది. పోర్టికోలో ఫియట్ ప్రక్కనే ఆగివున్న మోరిస్‌ని చూడగానే నాహృదయం ఆనందంలో పొంగిపోతుంది.

నా పథకం విజయవంతం అయే సూచనలు కనబడుతున్నాయి. ప్రొద్దున్న అమ్మ దగ్గర బాధపడినది వృథా కాలేదన్న మాట! లాయర్ శివానందంగారు ప్రస్తుతం నాకు దైవంలా అనిపిస్తున్నాడు. నా భవితవ్యాన్ని దిద్దేది ఆయనే కదా! తప్పకుండా నాన్నగారు విల్లు మార్చి వ్రాయించుతూ వుండి వుంటారు!

హుషారుగా ఈల వేసుకుంటూ స్నానం ముగించి, డైనింగ్ రూమ్‌కు వెళ్ళాను.

అమ్మ, సరోజ టిఫిన్ తింటున్నారు.

నన్ను చూడటంతోటే సరోజలేచి, బేసిన్‌లో చేయి కడుక్కుని, నాకు కూడా చపాతీ వడ్డించింది.

"ప్రసాద్! మరి మామయ్యా దగ్గరకు వెళ్ళి రమ్మంటావా?" అడిగింది అమ్మ.

నేను చిరునవ్వుతో సరోజవేపు చూశాను. సరోజ మొహంలో ఆత్రుత తొంగిచూస్తోంది.

"అదేమిటమ్మా? మగ పెళ్ళివాళ్ళం మనం వెళ్ళడం ఏమిటి? వాళ్ళే రావాలిగాని," అన్నాను నవ్వుతూ.

"అబ్బో, గొప్ప!" సరోజ వెక్కిరిస్తూ అంది.

"ఏడిశావ్ లేరా! అన్నయ్య నా కంటే పెద్దవాడనే గౌరవం కొద్దీ నేనే వెళ్ళి అడగాలి. కాస్త టిక్కెట్ రిజర్వ్ చేసిరా!" అంది అమ్మ.

నా ప్లాన్ విజయవంతమవడానికి ఇది మరో మెట్టు.

"ఎల్లుండికి చేస్తాను. నువ్వు అన్నీ తీరికగా సర్దుకుని వెళ్ళవచ్చు! అన్ని విషయాలు మాట్లాడి మెల్లిగానే రా! ఇక్కడ ఇబ్బందేమీ వుండదు," అన్నాను.

అమ్మ నవ్వింది.

"కనీసం పదిరోజులైనా వుండివస్తాను. ఇక్కడ నా కోడలు వుండగా ఇబ్బంది ఏముంది?"

సరోజ గర్వంగా నావైపు చూస్తోంది.

"అమ్మా! లాయర్ గారు వచ్చినట్టున్నారు" మెల్లిగా సంభాషణ ధోరణి మారుస్తూ అడిగాను.

"అవును!...మీ నాన్నగారికి ఎప్పుడూ తొందరే!" ముభావంగా అంది.

అమ్మ మాటలోని అర్థం నాకు అంతుబట్టలేదు. నాన్నగారు తొందర పడటం ఏమిటి? అంటే, నా పేరు మీద ఆస్తి వ్రాయడం అమ్మకు ఇష్టం లేదా? అమ్మ అలా ఆలోచించే మనిషి కాదే! అమ్మనే వివరంగా అడుగుదామని పించింది.

ఇంతలో అంబుజం వచ్చింది.

"అమ్మా! అయ్యగారు రమ్మంటున్నారు" చెప్పి కిచెన్ రూమ్‌లోకి వెళ్లిపోయింది.

అమ్మ చేయి కడుక్కుని, నాన్నగారి రూమ్ వేపు వెళ్లింది.

సరోజ వేపు చూశాను. ఎటో చూస్తూ ఆలోచి

స్తోంది.

"సరోజా నీ అభిప్రాయం ఏమిటి?" అడిగాను చేతులు కడుక్కుంటూ.

ఉలిక్కిపడి నవ్వింది.

"బావా! నిన్ను ప్రేమించాను. పెళ్ళికాని ఆడపిల్ల ఏం చేయకూడదో, నీకోసం, నీమీద నమ్మకంతో, ఎంత వరకూ వెళ్ళగలనో అంతవరకూ వెళ్ళాను. అంతా నీకు తెలుసు! నువ్వు మనసు మార్చుకుంటావని నేను ఎప్పుడూ ఊహించలేదు...నీ ఇష్టమే నా ఇష్టం!"

సరోజ అంటున్న ఒక్కొక్కపదం మెత్తని కత్తిలా నా హృదయంలో గుచ్చుకున్నాయి.

ప్రస్తుతం నేను రెండువేపులా మంచి పదునుగల కత్తితో ఆడుకుంటున్నానేమో అనిపిస్తోంది...!

8

స్కూటర్ పోర్టికోలో ఆపి, హాలులోకి వచ్చాను.

అంబుజం ఎదురువచ్చింది. అంబుజం ఈ రోజు ఎందుకనో మరీ సెక్సీగా కనిపిస్తోంది. బహుశా నాలో ఆల్కాహాల్ పని చేస్తుండటం వలన కాబోలు! ఒక్క క్షణం మనసు ఊగిసలాడింది అంబుజాన్ని బలంగా ముద్దు పెట్టుకోవాలని! నిలద్రొక్కుకుని చిరునవ్వు నవ్వాను.

"సరోజ ఎక్కడుంది?" అడిగాను.

"వంటింట్లో వున్నారు. స్వీట్లు చేస్తున్నారు." నా కళ్ళల్లోకి ఆశగా చూస్తూ చెప్పింది అంబుజం.

"పెళ్ళికి వెళ్ళాలి! రెడీగా వుండమని చెప్పు!"

గబగబా నా రూమ్‌కి వచ్చాను. టేబిల్ మీద 'శుభ లేఖ' అందంగా నవ్వుతుంది. తీసి జేబులో పెట్టుకున్నాను.

నా డ్రాయర్ సొరుగు కొంచెం ఇవతలగా జరిగివుంది. అనుమానంగా లాగి చూశాను. తాళం వేయడం మరచి పోయినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను.

నా డైరీ ఈ సొరుగులోనే వుంటుంది! డైరీలో నిర్మలతో నా వివాహ విషయాలు కూడా వ్రాసుకున్నాను. సరోజగాని ఈ డైరీ చదవలేదు కదా!

ఒక్కసారి గుండె దడదడలాడింది.

సరోజగాని చదివితే నా ప్లాన్...జరగదేమో! నిజానికి నా ప్లాన్ గురించి డైరీలో ఏమీ వ్రాయలేదు. ఈ విషయం కొంచెం ధైర్యాన్నిస్తోంది. అమ్మ క్రితం రోజే మామయ్యా వాళ్ళ వూరు వెళ్లింది.

డైరీ సొరుగులో పడేసి, తాళం వేసి వుషారుగా కిచెన్ రూమ్ వేపు వెళ్లాను.

కమ్మటి గులాబ్ జాం వాసన నన్ను ఆహ్వానిస్తోంది.

సరోజ నవ్వు చూశాకగాని నా గుండెలు కుదుట పడలేదు. బహుశా డైరీ చూసి వుండదు. నిజంగా చూసి నట్లయితే రియాక్షన్ వేరే విధంగా వుండేది.

"సరోజా! టైమ్ లేదు. నాన్నగారు మనిద్దర్నీ త్వరగా పెళ్లి దగ్గరకు వచ్చేయమన్నారు క్విక్!" అన్నాను కుర్చీలో కూర్చుంటూ.

"అయిపోయింది బావా! ఐదు నిముషాలలో తయారవుతాను." చెప్పి, గ్యాస్ స్టౌ ఆఫ్ చేసి, గులాబ్ జామ్ బీరువాలో పెట్టి వచ్చింది.

"సరోజా ఆకలిగావుంది" అడిగాను.

"ఇప్పుడు కాదు. పెళ్ళినుండి వచ్చిన తరువాత... అయినా నీ కోసమని చేయలేదు. నా కోసం చేసుకున్నాను" చెప్పి రివ్వున వెళ్ళిపోయింది.

సరోజ మాటలలోని చిలిపితనానికి జాలి వేసింది.

పది నిముషాలలో ముస్తాబై వచ్చింది. తెల్లటి మ్యాచింగ్ డ్రెస్‌లో వనదేవతలా వెలిగిపోతోంది.

"ఏమిటి పెళ్లి కూతురిలా తయారయ్యావు?" నవ్వుతూ అడిగాను.

సరోజ సమాధానం చెప్పకుండా నా కళ్లలోకి నిశ్చలంగా చూసింది. అందులో ఎలాంటి భావాన్ని చదవలేక పోయాను.

సరోజ చేయి పట్టుకుని, స్కూటర్ వేపు నడిచాను.

వరండాలో అంబుజం నిలబడివుంది. ఇంటి జాగ్రత్తలు చెప్పి, స్కూటర్ స్టార్ట్ చేసాను.

9

చలిగాలి రివ్వున వీస్తోంది. ఒంట్లో ఉన్న విస్కీ ప్రభావంవలన నన్ను చలిగాలి అంతగా బాధించడం లేదు. సరోజ మాత్రం ముడుచుకుపోయింది.

స్కూటర్‌ని గేటుగుండా తోటలోకి పోనిచ్చాను.

ఆ తోట అంతా చీకటి గుయ్యారంగా ఉంది. పెద్ద పెద్ద మామిడి చెట్లు దయ్యాల్లా కనబడుతున్నాయి. గాలికి అటూ యిటూ ఊగుతూ ఆకులను రాలుస్తున్నాయి. చెట్ల సందున చంద్రుడి మసక వెలుతురు గుడ్డిగా పడులోంది.

స్కూటర్ ఇంజన్ ఆఫ్ చేసి, సరోజవేపు చూశాను.

"బావా! పెళ్ళి ఇక్కడా జరిగేది? ఒక్క లైట్ కనబడటంలేదు" ఆశ్చర్యంగా అడిగింది సరోజ.

ఒక్కసారి పెద్దగా నవ్వాను, బహుశా మేకను చూసిన పులి ఇలాగే నవ్వుతుంటుందేమో!

నా నవ్వు విని శాబోలు వెంకటేశ్ పరుగెత్తుకొని వచ్చాడు. వెంకటేశ్ కిరాయి రౌడీ.

"ఏమయింది?" అడిగాను ఆత్రుతగా.

"అంతా సవ్యంగా జరిగింది. మీ ఇద్దరినీ యెవరో అపహరించారని చెప్పి,మీ నాన్నగారిని తీసుకువచ్చాను" చెప్పాడు వెంకటేశ్.

"ఎక్కడ వున్నారు?"

"తోటలోపల! రాఘవులు, సత్యం కూడ అక్కడే ఉన్నారు" చెప్పాడు వెంకటేశ్.

సత్యం కూడా కిరాయి రౌడీనే. వీళ్ళిద్దరినీ రాఘవులు కుదిర్చాడు.

"పద" కదిలాను.

"ఆగు! ఏమిటిదంతా? వీళ్ళంతా ఎవరు? మామయ్యను యిక్కడకు యెందుకు తీసుకువచ్చారు...?" నన్ను పట్టుకుని, బలంగా కుదుపుతూ అడిగింది సరోజ.

"అనవసరంగా గొడవ చేయకు! సంగతేమిటో కొద్ది సేపట్లో నువ్వే తెలుసుకుంటావ్!"

నా స్వరంతో క్రూరత్వం ధ్వనిస్తోంది.

"మీరంతా యేదో కుట్ర చేస్తున్నారు. నేను ఇప్పుడే వెళ్ళి పోలీసులను తీసుకువస్తాను."

సరోజ గేటువేపు పరుగెత్తడానికి నాలుగు అడుగులు వేసింది.

వెంకటేశ్ గబుక్కున ముందుకు దూకి, పట్టుకున్నాడు. సరోజ పెనుగులాడుతోంది. నేనుకూడా వెళ్ళి సరోజను గట్టిగా పట్టుకున్నాను. ఇద్దరమూ కలసి సరోజను లోపలకు లాక్కుని వెళ్ళాం!

రాఘవులు, సత్యం కూర్చుని త్రాగుతున్నారు. వాళ్ళకు వెనుకగా వున్న చెట్టుకు నాన్నగారు కట్టివేయబడి వున్నాడు. నోటికి టేప్ అంటించబడి వుంది.

నన్ను చూడగానే ఆయన మొహంలో కనిపించిన వెలుగును గుడ్డి వెలుతురులోకూడ గుర్తించగలిగాను.

మమ్మల్ని చూడగానే, సత్యం, రాఘవులు లేచి వచ్చారు. నలుగురంకలసి సరోజను ప్రక్కనవున్న చెట్టుకు కట్టేసాం!

నాన్నగారి మొహంలోని భావాలు మారిపోతు న్నాయి.

సత్యం వెళ్ళి నాన్నగారి నోటికున్న టేప్ తీశాడు.

"బాబూ! ఏమిటిరా ఇదంతా...?" అడిగారు దీనంగా.

ఆయన కంఠంలో యిదివరకటి గాంభీర్యత లేదు!

"ఇప్పుడు ఆస్థి యెవరి పేరుమీద ఉంది?" సూటిగా అడిగాను.

"ఎందుకు?" అడిగారు.

"అదంతా అనవసరం! నాకు ఖచ్చితంగా తెలవాలి!" కొంచెం కోపంగా అరిచాను.

"నేను చెప్పను."

ఆయన కంఠంలో తిరిగి దృఢత్వం గోచరిస్తోంది.

రాఘవులు సూట్ కేస్ లోంచి ఆరు అంగుళాల బాకు తీసాడు. దానిని చూస్తూనే సరోజ 'కెవ్వ'న అరిచింది. సత్యం, సరోజదగ్గరకు వెళ్ళి నోరు మూసాడు.

"ప్రసాద్! ఆస్థికోసం నువ్వింత దిగజారిపోతావనుకో లేదు. సరే చెబుతాను విను. ప్రస్తుతానికి నా పేరుమీదే ఉంది. మీరిద్దరూ పెళ్ళిచేసుకుంటే మీ కిద్దరికీ చెందు తుంది, లేనిపక్షంలో సరోజకు చెందుతుంది."

"అదే జరక్కూడదు! మొత్తం నా పేరుమీదే వ్రాయాలి!" అరిచాను.

"నేను వ్రాయను" మొండిగా అరిచారు.

"మీరు వ్రాయకపోయినా బాధలేదు. మిమ్మల్ని పరలోకానికి పంపిస్తే, వారసుడిని గనుక ఖచ్చితంగా నాకే వస్తుంది."

"బావా! మామయ్యను ఏమీ చేయకు. నాకు ఆ ఆస్తి మీద యెంతమాత్రం యిష్టంలేదు. కావాలంటే నువ్వే తీసుకో! మామయ్యని మాత్రం విడిచిపెట్టేయి" సరోజ దీనంగా అడిగింది ఏడుస్తూ.

"ఇలాంటి నీచులకు నా ఆస్థిమాత్రం ఇవ్వను" క్రోధంగా అన్నారు నాన్నగారు.

"ప్రసాద్! టైమ్ వేస్టుచేయక! తోటమాలికి రెండు గంటలు మాత్రమే డబ్బిచ్చాం! పని ఎంత త్వరగా జరిగితే అంత మంచిది..." అసహనంగా అన్నాడు సత్యం.

తలూపి, నాన్నగారివేపు తిరిగాను.

"మీ ఇద్దరివలన నాకు యెలాగూ కష్టాలు తప్పవు. మీ యిద్దర్నీ చంపేస్తే యే చిక్కూ వుండదు. సత్యం, వెంకటేశ్! మీ పని కానివ్వండి" చెప్పి, విస్కీ బాటిల్ అందుకున్నాను.

సరోజ ఏడుస్తూ తిడుతోంది.

నాన్నగారు కట్లు తెంచుకోవడానికి పెనుగులాడుతున్నారు.

రాఘవులు బాకు తీసుకుని నాన్నగారివేపు కదిలాడు.

"బావా! కావాలంటే నన్ను చంపేయి! చిన్నప్పట్నించీ మామయ్య మనిద్దర్నీ ఎంతో ప్రేమగా పెంచారు. ఆయనను వదిలేయి. నేను యెలాగూ చచ్చిపోదామనుకుంటున్నాను" ఏడుస్తూ అంది సరోజ.

"ఎందుకు చచ్చిపోదామనుకొన్నావ్...?" అడిగాను.

"హుఁ! నీ డైరీ అంతా చదివాను. నీ నిజస్వరూపం బయట పడిపోయింది. నిర్మలతో నీ పెళ్ళి జరిగిపోయింది. ఎలాగూ నా జీవితం నాశనం అయిపోయింది. నీ వలన తల్లినికూడా కాబోతున్నాను. ఆ పాపాన్ని నాతోనే అంతం చేయాలనుకున్నాను. అందుకే గులాబ్ జాంలో విషం కలిపి చేశాను. రాత్రి పడుకోబోయేముందు తిని చనిపోవాలనుకున్నాను. కావాలంటే ఇప్పుడే నన్ను చంపేయి! మామయ్యని మాత్రం విడిచిపెట్టు!" దీనంగా అడుగుతోంది సరోజ. వెక్కుతూ ఏడుస్తోంది.

"భ్రష్టుడా! ఇంతకు సాహసించావా? ఇన్ని పాపాలు చేసి సుఖంగా బ్రతకలేవు, మమ్మల్ని చంపేసినంత మాత్రాన చట్టం నిన్ను వదిలిపెట్టదు."

నవ్వు వచ్చింది. పెద్దగా నవ్వుకున్నాను.

"నగరంలో బందిపోటు దొంగలు తిరుగుతున్నారని, దొంగతనాలు చేస్తూ, అడ్డు వచ్చినవాళ్ళను చంపుతున్నారని పేపరులో చదవడం లేదా! అది చూసే ఈ పథకం వేసుకున్నాను. మీరిద్దరూ పెళ్ళికి వస్తుంటే బందిపోట్లు మిమ్మల్ని దోచుకుని, చంపేసి పారిపోయారని పోలీసులను నమ్మించగలను."

నా పథకం విన్న ఆయన నోటమాట రాలేదు.

రాఘవులు బాకుతో రెడీగా వున్నాడు. నా ఆజ్ఞ కోసం ఎదురుచూస్తున్నాడు.

"ప్రసాద్! సరోజ శరీరం నీకు అవసరంలేదు కదా! ఎలాగూ చంపేస్తున్నాం కాబట్టి, నేను ఒక్కసారి..."

సత్యం భావం నాకు అర్థమయింది.

ఆ మాట విని సరోజ గడగడలాడిపోయింది.

నాన్నగారు వణుకులాడుతున్నారు.

నా మెదడులో ఏదో ఆలోచన మెరిసింది.

నాన్నగారికి హార్ట్ ఎటాక్ వుంది! సరోజను రేప్ చేసినట్టయితే అది చూడలేక ఆయన గుండె ఆగిపోతుంది. బాకుతో పొడిచి రక్తపాతం చేసేకంటే ఇదే సులువైన మార్గం! బందిపోట్లని చూసి గుండె ఆగిపోయిందని అనుకుంటారు!

"రాఘవులు! ఒక పావుగంట ఆగు! ముందు సరోజ సంగతి చూడండి" చెప్పాను.

"బావా!..." ఒణికిపోతోంది సరోజ.

నాన్నగారు ఏడుస్తున్నారు. తిడుతున్నారు.

రాఘవులు, సత్యం, వెంకటేశ్‌లు ఆకలిగా సరోజ వేపు కదిలారు.

ఈ పరిస్థితుల్లో గుండెబలంకోసం మరికొంత విస్కీ గొంతులో పోసుకున్నాను.

ఏమి జరిగినా కాలం ఆగదు.

అరగంట ముందుకు పరుగెత్తింది.

"శవాలను కారులో పడేసి, కొండదగ్గర మెయిన్ రోడ్ మీద వదిలిపెట్టండి! నగలు, పర్సు, వాచీలు తీసేయండి! ఎర్రసిరాతో మనం రాసిన బందిపోట్ల హెచ్చరికను కారు ఫ్రంట్ డోర్ గ్లాస్‌కు అతికించండి! జాగ్రత్త! ఎక్కడా వేలిముద్రలు మాత్రం విడిచిపెట్టవద్దు!"

వాళ్ళకు డబ్బు తీసి ఇచ్చి, జాగ్రత్తలు చెప్పి, స్కూటర్ వేపు నడిచాను.

10

రాత్రి పదిగంటలు దాటింది.

స్కూటరు గేటుబయట ఆపాను. అంబుజం వరండా

లోనే ఉంది. వచ్చి గేటు తీసింది. స్కూటర్‌ని పోర్టికోలో ఆపి, ఇంజన్ ఆఫ్ చేశాను.

"మీ ఇంటికి రావడం ఇదే మొదటిసారి" అన్నది నిర్మల బిల్డింగ్‌ని పరికించి చూస్తూ.

"ఇకమీద నీదేకదా," నవ్వాను.

నిర్మల చేయి పట్టుకుని లోపలను నడిచాను. అంబుజం మమ్మల్ని అనుసరించింది.

నిర్మలను చూడగానే అంబుజం కళ్ళల్లో జనించిన ఈర్ష్య స్పష్టంగా చూడగలుగుతున్నాను. ఆడదానిమీద ఆడదానికి ఈర్ష్య ఇందుకే కాబోలు!

"అంబుజం! నాన్నగారు, సరోజ రాలేదా?" అడిగాను ఏమీ తెలీనట్టు.

"అదేమిటి బాబూ! సరోజమ్మగారు మీతోనే కదా వచ్చారు" ఆశ్చర్యంగా అడిగింది.

దాని ఆశ్చర్యానికి కారణం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. కాని ఈ పరిస్థితుల్లో తప్పకుండా చెప్పాలి!

"దారిలో నాన్నగారు కనబడ్డారు. సరోజను ఆయనతో పంపి, నేను వేరే పనిమీద వెళ్ళాను."

అంబుజం మాట్లాడకుండా నిర్మలనే పరీక్షగా చూస్తోంది.

"అంబుజం! భోజనం పైకి తీసుకురా మా ఇద్దరికీ" చెప్పి, నిర్మలతో మెట్లవేపు కదిలాను.

"ఇంత పెద్ద ఇల్లు అని యెప్పుడూ చెప్పలేదే!' నిర్మల ఇంకా ఆశ్చర్యంలోనుండి తేరుకోలేక తబ్బిబ్బవుతూ అడిగింది.

"ఇప్పుడే యేం చూశావ్? పైకి రా!" గర్వంగా చెప్పాను.

నిర్మలకు ఇల్లంతా చూపించి, నా బెడ్ రూమ్‌కు తీసు కెళ్ళాను.

టైమ్ చూసాను. పదకొండు అవుతుంది.

శరీరమంతా బాగా అలసిపోయింది—మధ్యాహ్నం నుండి తాగుతూనే ఉన్నాను. కొంచెం మత్తుగా ఉంది.

బాత్ రూమ్‌కెళ్ళి మొహం కడుక్కున్నాను. చల్లటి నీళ్ళు తగలగానే ప్రాణం లేచివచ్చినట్లయింది. నిర్మల కూడా మొహం కడుక్కుని వచ్చింది.

నిర్మలలాంటి అనుకూలవతి నాకు భార్యగా లభించడం నేను పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమేమో!

ఫ్రిజ్ తెరిచి హేవార్డ్స్ బ్రాందీ, సోడా బయటకు తీసాను.

నిర్మల డ్రెస్సింగ్ టేబిల్ ముందు కూర్చుని అలంక రించుకుంటోంది.

బ్రాందీ గ్లాసులో పోసి, సోడా కలిపి గొంతులో పోసుకున్నాను. గొంతునుంచి కడుపువరకు సురసుర మండుతూ వెచ్చ వెచ్చగా జారిపోతోంది బ్రాందీ!

గ్లాస్ ఖాళీచేసి, నిర్మల దగ్గరకు వెళ్ళాను. డ్రెస్సింగ్ మిర్రర్‌లో నన్ను చూసి మత్తుగా, చిలిపిగా నవ్వింది. ఆమెనుండి వచ్చే పరిమళాలు నన్ను వివశుడ్ని చేస్తు న్నాయి. వెనుకనుండి గట్టిగా కౌగలించుకున్నాను. నా శరీరం వేడి మంటలతో దహించుకుపోతోంది.

మిర్రర్‌లో అంబుజం రూమ్‌లోకి రావడం కనిపి స్తోంది. నిర్మలను వదిలి, సిగరెట్ వెలిగించాను.

అంబుజం రెండు టీపాయ్‌లు దగ్గరగా జరిపి పాత్రలు సర్దుతోంది.

మరో గ్లాసు బ్రాందీ ఖాళీ చేసాను.

అంబుజం నావేపు వింతగా చూస్తోంది. ఇంట్లో త్రాగడం ఇదే మొదటిసారి!

ఐదు నిముషాల్లో అన్నీ సర్దేసి, క్రిందకు వెళ్ళిపోయింది.

"చాలా ఆకలిగా ఉందండీ!" అంది నిర్మల టీపాయ్ మీదున్న ప్లేట్ వైపు చూస్తూ.

నాకూ ఆకలిగానే వుంది.

ఇద్దరమూ ప్రక్క ప్రక్కనే కూర్చున్నాం!

టీపాయ్‌మీద ఉన్న రెండు ప్లేట్స్‌లో ఒకదాన్ని తీసి క్రింద పెట్టేసి, ఇద్దరమూ ఒక ప్లేట్‌లో భోజనం చేయడం ప్రారంభించాం!

నిర్మల ప్రక్కన కూర్చొని, ఒకే ప్లేట్‌లో తినడం ఇదే మొదటిసారి!

అన్ని పదార్థాలు నేనూ నిర్మల పూర్తిచేసేసరికి అర గంట పట్టింది.

నిర్మల ప్లేట్స్ అన్నీ తీసి గోడవారగా పెట్టి, టీపాయ్‌ని క్లీన్ చేసింది.

చాలా రోజుల తరువాత ఈరోజే తృప్తిగా తిన్నాను. నిర్మలతో అనుభవించబోయే స్వర్గాన్ని తలచుకొంటుంటే శరీరం పులకరిస్తోంది!

నిర్మల ఒడిలో తలపెట్టుకుని పడుకున్నాను. ఏవో కబుర్లు చెబుతోంది. వింటున్నాను.

ఇరవై నిముషాలు క్షణాల్లా గడిచిపోయాయి.

"ఇప్పుడే వస్తాను" చెప్పి, నిర్మల బాత్‌రూమ్ వేపు వెళ్ళింది.

నేను షర్టు విప్పి హేంగర్ మీద వేసి సిగరెట్ వెలిగించాను. కళ్ళు మత్తుగా మూతలు పడుతున్నాయి.

అంబుజం వచ్చి గోడవారగా ఉన్న ఎంగిలి ప్లేట్స్ అన్నీ ఒక్కటిగా సర్దుతోంది.

"బాబుగారూ!" అంబుజం పిలిచింది.

తల ఎత్తి చూశాను.

ఈసారి నాకు ఎందుకనో అంబుజం కళ్ళల్లో ఏ విధమైన కోరిక కనబడలేదు. కళ్ళలో నీళ్ళు మాత్రం తళుక్కున మెరిసాయి.

"మీరు ఇలా తాగి పాడైపోవడం చూస్తే బాధగా ఉంది" గాద్గదికంగా అంది. అంబుజం కళ్ళలోనుండి నీళ్ళు ధారగా కారుతున్నాయి.

నాకు తెలుసు! అంబుజం నన్ను ప్రేమిస్తోంది. కాని, ఒక పనిమనిషి దగ్గర తప్పు చేస్తున్నట్లు తలొంచడానికి నా అంతస్థు అడ్డు వస్తోంది.

"ఆ విషయం నీ కనవసరం! నీపని చూసుకో" కఠినంగా అన్నాను.

అంబుజం మాట్లాడలేదు.

"బాబుగారూ!" ప్లేట్స్ తీసుకుని వెడుతూ మళ్లీ పిలిచింది అంబుజం.

"ఏమిటి?" అడిగాను విసుగ్గా.

"నిర్మలతో మీకు ఇదే మొదటి పరిచయమా?" అడిగింది అంబుజం.

నాకు అంత విసుగులో కూడా ఆశ్చర్యమేసింది. నిర్మల పేరు అంబుజానికి ఎలా తెలిసింది? ఇదివరకు ఇద్దరికీ పరిచయముందా? ఆ విషయమే అడిగాను.

అంబుజం నవ్వింది.

"నిర్మలతో పరిచయం లేదుగాని, ఇదివరకు చాలా సార్లు చూసాను."

"ఎక్కడ?"

"మన లాయర్ గారింట్లో! ఇలాంటి పడక గది లోనే..."

"నోర్ముయ్!" అరిచాను.

అంబుజం చెప్పడం ఆపేసింది.

గుండెల్లో ఏదో తెలీని గుబులు నాట్యం చేస్తోంది.

అంబుజం ప్లేట్స్‌తో వెళ్లబోయింది. పిలిచాను.

"నిజం చెప్పు! ఈర్ష్యతో మాత్రం అబద్ధం చెప్పకు" నిలదీసి అడిగాను.

"నా కెందుకు ఈర్ష్య? నేను చెప్పేది నిజమే! నిర్మల అమ్మ, రాఘవులు అనే బ్రోకర్ కలసి నిర్మలను పెట్టుకుని లాయర్ గారిని బ్లాక్ మెయిల్ చేసి ఏడిపిస్తున్నారు. ఇంకా చాలా మంది దగ్గర డబ్బు గుంజుతున్నారుట. అదే వాళ్ళ వృత్తట! ఈ విషయాలన్నీ మీరు లాయరుగారిని అడిగి తెలుసుకోండి..."

నా తల గిర్రున తిరిగిపోయింది.

అంబుజం చెబుతున్న ఒక్కొక్క మాట కర్ణ కఠోరంగావుంది. ఎవరో రాక్షసుడు భయంకరంగా వికటాట్టహాసం చేస్తూ బిగ్గరగా చెవి దగ్గర అరుస్తున్నట్టుంది.

ఎంత మోసం? గుండె ఆగిపోయిందనిపిస్తోంది. కాలం స్థంభించిపోతోంది! నా గుండెల్ని ఎవరో పిండుతున్నారు. నా పాపాలకు నిష్కృతి లేదు.

నన్ను తియ్యని మాటల్లో ముంచి, నన్ను ప్రేమిస్తున్నట్లు పతివ్రతగా నటించి, నాచేతే నా వాళ్ళను హత్య చేయించిన ఆ భయంకర రాక్షసిని... నా చేతులతో నే చంపి పగ తీర్చుకోవాలి!

నా శరీరం క్రోధంతో ఒణికిపోతోంది!!

ఆఖరిసారిగా ఏడుస్తున్న సరోజ మొహం, దీనంగా వేడుకుంటున్న నాన్నగారి దీనవదనం కళ్ళముందు మెదులుతోంది!

నా థియరీ నన్ను పశువుగా, రాక్షసుడిగా మార్చింది. సూర్యరశ్మి సోకిన మంచుతెరలా నా థియరీ కరిగిపోతోంది. ఆ మంచుతెర వెనుకనున్న భయంకర స్మశానం కళ్ళకు స్పష్టంగా కనబడుతోంది.

సరోజ పోయేముందు ఆఖరిసారిగా చేసిన గులాబ్ జామ్ తెచ్చిపెట్టమని, అంబుజానికి చెప్పి పంపేసి డ్రాయరు సొరుగు లాగాను.

కాలేజీ గొడవల్లో నా ఆత్మరక్షణకోసం తెచ్చుకున్న బటన్ నైఫ్ కనబడింది. తీసి బటన్ నొక్కాను.

నిర్మల!...ఆ పాతకిని...కసిదీరా పొడిచి చంపాలి!

నాకు పిచ్చి ఎక్కుతోంది. బహుశా పిచ్చివాడిని అయిపోయానేమో! ఇదంతా కలేమో! తల వేగంగా తిరుగుతోంది!

అంబుజం ప్లేటులో గులాబ్ జామ్ తెచ్చి, టీపాయ్ పైన పెట్టి వెళ్ళిపోయింది.

నేను లేచివెళ్ళి గది తలుపులు బిగించాను. నా చేతిలో బటన్ నైఫ్ బిగుసుకుపోతోంది.

ఒక్కొక్క అడుగే వేస్తూ బాత్ రూం వేపు కదిలాను.

తలుపు దగ్గరగా వేసివుంది. నెట్టాను. తలుపు తెరుచుకుంది.

ఎదురుగా—నిర్మల చలిజ్వరం వచ్చినదానిలా వణికిపోతోంది. అంబుజం చెప్పిందంతా విన్నదన్నమాట! రాక్షసి—తన బండారం బయటపడిందని భయంగా నన్నే

చూస్తుంది.

ఇప్పుడు నా కంటికి నిర్మల అందంగా కనిపించటం లేదు. పిశాచంలా కనిపిస్తోంది. నాజీవితాన్ని, నా కుటుంబాన్ని సర్వనాశనం చేసిన ఆ పాతకిని కత్తితో కండగా కోయాలి! విషపురుగులాంటి ఆ ఆడది, బ్రతికుండటానికి వీల్లేదు...!

చటుక్కున బటన్ నైఫ్‌ని పైకెత్తి నిర్మల గుండెల్లో బలంగా దింపాను. కీచుగా అరుస్తూ నేలకూలింది. అయినా నా కసిదీరా వళ్ళంతా తూట్లు పడేటట్లు పొడుస్తూనే వున్నాను.

పావుగంట తర్వాత గాని నా ఆవేశం చల్లారలేదు.

లేచి నిలబడ్డాను. నిర్మల ఆకారం కనిపించటంలేదు. రక్తపు ముద్దగా వుంది. బాత్రూం నిండా రక్తం పేరుకొని ఎర్రగా మెరుస్తోంది.

కత్తి అక్కడే పడవేసి, గదిలోకి వచ్చాను. సరోజను చివరిసారిగా తలుచుకుంటూ, టీపాయ్‌మీదున్న గులాబ్ జాం ప్లేటును అందుకొన్నాను...

ఐ పో యిం ది.